


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ శ్రీచక్ర న్యూస్ టీవీని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్, షేర్ చేయండి.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 7 | సంచిక 341 | కర్నూలు | గురువారం, 25 ఏప్రిల్ 2024 | పేజీలు 09 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad


## కులగణన హామీపై బిజెపిలో భయం

- ఆర్థిక అసమానతలు గుర్తించడానికే సర్వే
- కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సతకం దీనిపైనేనని వ్యాఖ్య
- ఢిల్లీలో జరిగిన సదస్సులె రాహుల్ స్పష్టీకరణ





**న్యూఢిల్లీ, ఏప్రిల్24(శ్రీచక్ర) :**

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన 'సామాజిక-ఆర్థిక సర్వే' హామీపై ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ స్పష్టత ఇచ్చారు. దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేది తెలుసుకునేందుకే సర్వే చేస్తామని తాము చెబుతున్నామని అన్నారు. సర్వే అనంతరం చర్యలు తీసుకుంటామని తాము చెప్పలేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 'సంపద సర్వే' హామీ రాజకీయంగా దుమారం రేపుతోంది. ప్రజల సంపద, నగల్ని దోచుకుని అందరికీ పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో చెబుతోందంటూ ప్రధానమంత్రి మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు కూడా మోదీ విమర్శలకు దగ్గరగా ఉన్నాయనే అభిప్రాయానికి తావిచ్చింది. అమెరికాలో వారసత్వ పన్ను ఉందని, ఆ ప్రకారం ఒక వ్యక్తి మరణం తర్వాత ఆయన సంపదనలో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు వెళ్తుందని, తక్కిన 55 శాతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, ఇది తనకు న్యాయంగానే అనిపిస్తోందని పిట్రోడా వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో 'సంపద సర్వే' హామీపై కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. ఢిల్లీలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణనకు ఎందుకు బీజేపీ వారు భయపడుతున్నారని ప్రశ్నించారు. సర్వేతో అసలు సమస్య ఎంటో, ఎక్కడుందో తెలుస్తుందని అన్నారు. తాము అధికారంలోకి రాగానే తొలి నిర్ణయం దీనిపైనే ఉంటుందన్నారు. సమాజంలో అన్యాయానికి గురవుతున్న 90 శాతం మందికి న్యాయం కల్పించడమే తమ ఉద్దేశమన్నారు. దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేది తెలుసుకునేందుక సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణన ఉద్దేశమని చెప్పారు. దేశభక్తులమని చెప్పుకునే వారికి సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణన గురించి భయమెందుకని ప్రశ్నించారు. 70 ఏళ్ల తర్వాత చేపట్టనున్న కీలకమైన సర్వే ఇదని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చూసి ప్రధానిలో ఆందోళన మొదలైందని చెప్పారు. 90 శాతం భారతీయులకు అన్యాయం జరిగిందని, దీన్ని సరిచేయాలని తాను చెప్పినప్పటి నుంచి ప్రధాని, బీజేపీ తనపై దాడి మొదలుపెట్టినట్టు చెప్పారు. కచ్చితంగా తమది (కాంగ్రెస్) రివల్యూషనరీ మేనిఫెస్టో అని రాహుల్ స్పష్టం చేశారు.

## ఎపిలో వలంటీర్ల రాజీనామాలు ఆపాలి

- హైకోర్టులో పిటిషన్‌పై విచారణ

**అమరావతి, ఏప్రిల్24(శ్రీచక్ర) :**

ఏపీలో వాలంటీర్ల రాజీనామాల పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికలు ముగిసే వరకు రాజీనామాలను ఆమోదించవద్దని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పిటిషన్‌లో కోరారు. ఇప్పటి వరకు 62వేల మంది రాజీనామా చేశారని, 900 మందిపై చర్యలు తీసుకున్నామని ఎన్నికల కమిషన్ తరఫు సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ కోర్టుకు తెలిపారు. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచామని చెప్పారు. రాజీనామాలు ఆమోదిస్తే వారంతా వైకాపాకు అనుకూలంగా ఉంటారని పిటిషనర్ తరఫు న్యాయవాది ఉమేశ్‌చంద్ర వాదించారు. ఆర్టికల్ 324 ప్రకారం ఈసీకి విస్తృత అధికారాలు ఉన్నాయని, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపేందుకు ఆ అధికారాలు వినియోగించవచ్చని తెలిపారు. పిటిషనర్ వాదనలపై కౌంటరు దాఖలు చేయాలని ఈసీని ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. రాజీనామాలు ఆమోదిస్తే వైసీపీకి అనుకూలంగా ఉంటారని పిటిషనర్ న్యాయవాది వాదించారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపేందుకు ఆధికారాలను వినియోగించవచ్చన్న న్యాయవాది తెలిపారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ఈసీకి ఆదేశాలు జారీ చేశారు. తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

## కోటక్ మహీంద్రాపై ఆర్‌బిఐ కొరడా

- ఆన్‌లైన్‌లో కొత్త కస్టమర్ల చేరికపై నిషేధం
- కొత్తగా క్రెడిట్ కార్డుల జారీపైనా ఆంక్షలు

**ముంబై, ఏప్రిల్24(శ్రీచక్ర) :**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో సంచలన నిర్ణయం తీసుకున్నది. ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన కొటాక్ మహీంద్రా బ్యాంక్ ఆన్ లైన్ సేవలపై ఆంక్షలు విధించింది. ఈ మేరకు బుధవారం ఆర్బీఐ ఆదేశాలు జారీ చేసింది. కొటాక్ మహీంద్రా బ్యాంక్ ఆన్ లైన్ సేవలకు సంబంధించి.. కొత్తగా ఎలాంటి క్రెడిట్ కార్డులు జారీ చేయటానికి వీల్లేదు. మొబైల్ బ్యాంకింగ్ సేవల కింద.. కొత్త కస్టమర్లను ఆన్ బోర్డ్ చేయకూడదని రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆదేశించింది. కొటాక్ మహీంద్రా బ్యాంక్ గత రెండు సంవత్సరాలుగా.. అంటే 2022, 2023 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి.. ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ గవర్నరెన్స్, ఐటీ రిస్క్ కేటగిరీల్లో లోపాలు ఉన్నట్లు ఆర్బీఐ గుర్తించింది. వరసగా రెండేళ్లపాటు ఈ లోపాలు బయటపడటంతో ఆంక్షలు విధించింది. ఈ క్రమంలో ఆన్‌లైన్ ద్వారా కస్టమర్లను తీసుకోవటం, ఆన్‌లైన్ ద్వారా క్రెడిట్ కార్డులను జారీ చేయటాన్ని నిలిపివేసింది. ఏప్రిల్ 23వ తేదీ వరకు ఉన్న కస్టమర్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదని.. యథావిధిగా లావాదేవీలు కొనసాగించవచ్చని.. వారి సేవలకు మామూలు గానే కొనసాగుతాయని స్పష్టం చేసింది. కొత్త ఖాతాదారులను చేర్చుకోవటంపైనే ఆంక్షలు ఉన్నాయని.. ఇప్పటి వరకు ఉన్న ఖాతాదారులకు సంబంధించిన సేవలు యధావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేసింది.

## వైఎస్‌ను తిట్టిన బొత్స పితృసమానులా

- జగన్‌కు ఉరిశిక్ష వేయాలన్న బొత్స మాటలు మరిచారా
- ఇప్పుడు కేబినేట్‌లో ఉన్న వారంతా వ్యతిరేకులే
- హామీలను అమలు చేయకుండా మభ్య పెట్టిన జగన్
- రేపల్లె సభలో జగన్‌పై షర్మిల ఘాటు విమర్శలు

2



## వైకాపా ప్రలోభాలకు దూరంగా ఉండండి

- ప్రచారంలో పురందేశ్వరి పిలుపు

**రాజమండ్రి, ఏప్రిల్24(శ్రీచక్ర) :**

అధికార పార్టీ ప్రలోభాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి కోరారు. బుధవారం గోపాలపురం మండలంలో విస్తృతస్థాయిలో ప్రచారం చేస్తున్న బీజేపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి పూరందేశ్వరికి తెలుగు మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలు నియోజవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అక్రమ సంపాదనపై దృష్టి తప్ప, అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని ఆగ్రహించారు. దళిత యువకులకు మృతికి కారణమైన హోం మంత్రి వనితను ప్రజల తిప్పికొట్టాలన్నారు. ప్లెక్సీల విషయంలో దళిత యువకుడు బలవన్మరణానికి హోంమంత్రి కారణ మయ్యారని మండిపడ్డారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గోపాలపురం నియోజవర్గ పరిధిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న స్మశాన భూముల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజమండ్రి పార్లమెంటు పరిధిలో ఉన్న ఎన్డీఏ కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు అందరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసీపీ నాయకుల ప్రలోభాలకు, బెదిరింపులకు ప్రజలు లొంగవద్దన్నారు. మే 13న స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కోవాలని పురందేశ్వరి వినతి చేశారు. కాగా.. పురందేశ్వరితో పాటు గోపాలపురం నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు కూడా జిల్లా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో భారీగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యం

- పోలీస్ రాజ్యం నడిపిన జగన్
- టీడీపీ నేత బోండా ఉమా విమర్శలు

విజయవాడ, ఏప్రిల్24(శ్రీచక్ర) :

రాష్ట్రంలో ఐదేళ్లు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష పార్టీలు నేతలు, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టారని టీడీపీ నేత బోండా ఉమా విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు పవన్ కళ్యాణ్ వంటి నాయకులను పోలీసులు వేధించారన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక, నామినేషన్‌లు వేశాక కూడా పోలీసులు అరాచకాలు ఆగలేదన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఒత్తిడితో కొంతమంది పోలీసులు టీడీపీ అభ్యర్థులపై అనేక కేసులు పెట్టారన్నారు. తప్పుడు కేసులు పెట్టారనేందుకు తానే ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. సీఎం పరిధిలో పోలీసులు లేరనే విషయం కూడా తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో పోలీసులు పనిచేయాలన్నారు. సజ్జల, మరో గొట్టంగాడు చెప్పాడని తమపై అక్రమ కేసులా అంటూ విరుచుకుపడ్డారు. నిన్న ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమావళి వర్తిస్తుందని తెలిపారు. వైసీపీ కండువా కప్పుకుని పనిచేసే పోలీసులపై ఫిర్యాదు చేస్తామని.. చట్టానికి, నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నార్త్ ఏసీపీ డి.యన్.ఎ ప్రసాద్, సీఐ దుర్గా ప్రసాద్‌లు వైసీపీకి అనుకూలంగా పని చేస్తున్నారని ఆరోపించారు. 'వెల్లంపల్లి పోస్ట్‌లు వేపించారని స్వామి భక్తి చూపుతున్నారు. మమ్మల్ని అన్యాయంగా ఇబ్బందులు పెడుతున్నారు. మా వాళ్లు ఎక్కడైనా కనిపిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. పోటీలో ఉన్న నేను ప్రచారానికి అనుమతి ఇవ్వాలని అర్జీ పెట్టాం. ఏసీపీ, సీఐలు అనుమతి రిజక్ట్ చేస్తున్నట్లు ఆర్‌ఓకి చెప్పారు. నేను స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే వీలు లేకుండా చేశారు. అడిగితే పనికిమాలిన కారణాలు, ఆంక్షలు పెడుతున్నారు. ఏ సమయంలో ఏ వీధిలో ఎవరి ఇంటి ముందు ఉంటారో సమయం చెప్పాలంట. ఎన్నికల ప్రచారంలో చెప్పిన సమయం ప్రకారం ప్రచారం నడుస్తుందా? నా రాజకీయ జీవితం లో ఇటువంటి నిబంధన ఎప్పుడూ చూడలేదయ, వినలేదు. దేశం మొత్తం లో కూడా పోటీ చేసే అభ్యర్థిగా రాత్రి తొమ్మిది వరకు ప్రచారం చేసుకోవచ్చు. నాకు పోలీసు పర్మిషన్ లేదని నా ప్రచారం ఆపడం దుర్మార్గం కాదా? వెల్లంపల్లికి ఈ నిబంధనలు వర్తించవా? సమయం వారికి పట్టదా?. ఇప్పటికే ఈ ఏసీపీ, సీఐలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఈరోజు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసి మరోసారి ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్నాం అని బోండా ఉమా వెల్లడించారు.

## విశాఖ ఉక్కు నష్టాలు తెలియవా

- వీరిని నమ్ముకుంటే నెత్తిన గుడ్డ వేసుకోవాల్సిందే
- సిఎం జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ రామకృష్ణ

విజయవాడ, ఏప్రిల్24(శ్రీచక్ర) :

విశాఖ ఉక్కు నష్టాల్లో ఉందన్న విషయం తెలియదనటం సీఎం పదవికే అవమానమని సిపిఐ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. జగన్, చంద్రబాబు బీజేపీ తానులో ముక్కలేనని.. వైసీపీ, టీడీపీలలో ఎవరిని గెలిపించినా బీజేపీ కుంపటి ప్రజల నెత్తిన పెట్టడం ఖాయమని రామకృష్ణ వ్యాఖ్యానించారు.. ఎన్డీఏ తోనే వైసీపీ కాపురమంటూ మనసులో మర్మాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బయటపెట్టారని రామకృష్ణ విమర్శించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. 1200 రోజులుగా విశాఖ ఉక్కు ఉద్యమం జరుగుతున్నా పట్టించుకోని జగన్‌కు ఇవాళ ఉక్కు కార్మికుల ఓట్లు గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంటు కార్మిక సంఘాల నాయకులకు సీఎం జగన్ పెద్ద ఝలక్ ఇచ్చారు. స్టీల్‌ఎ÷-లాంట్ సమస్యలు పరిష్కరించాలని నేతలు కోరగా, ఆయన విచిత్రమైన సమాధానం ఇచ్చారు. 'ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 230-240 కంటే ఎక్కువ సీట్లు రాకూడదని ప్రార్థన చేయండి. అప్పుడు వైసీపీ మద్దతుతో బీజేపీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది' అని జగన్ సెలవిచ్చారు. తద్వారా కేంద్రంలో ఎన్డీయేకే తన మద్దతు ఉంటుందనే విషయాన్ని సూటిగా చెప్పేశారు. గత ఎన్నికల సమయంలో 25 ఎంపీ సీట్లు తనకు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదాను సాధిస్తానని చెప్పిన జగన్, ఆ తర్వాత మాత్రం.. 'దేవుడి దయ మనకు లేదు. కేంద్రంలో బీజేపీకి మన అవసరం లేకుండా పోయింది' అని చేతులెత్తేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా అదే పాట పాడటం గమనార్హం. తమ సమస్యలు పరిష్కరించాలని వచ్చిన 'ఉక్కు' కార్మికులతో.. 'స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా?' అని చిత్రంగా ప్రశ్నించారు. వాస్తవానికి గత రెండ్రోజులుగా విశాఖ పర్యటనలో ఉన్న ఆయన, స్టీల్‌ఎ÷-లాంటు సమస్యపై గానీ, అదానీ గంగవరం పోర్టులో కార్మికుల సమ్మెపై గానీ ఎక్కడా మాట్లాడలేదు. ఎన్నికల సమయం కావడం, స్టీల్‌ఎ÷-లాంటు ఉద్యోగులు, కార్మికులు ఓట్లు కలిపి 50 వేలకుపైగా ఉండడం, ఇప్పుడు వారి సహకారం అవసరం కావడంతో వైసీపీ నాయకులు.....సీఎంతో భేటీకి ఉక్కు సంఘాల నాయకులకు అపాయింట్‌మెంట్ ఇప్పించారు. అన్ని కార్మిక సంఘాలకు చెందిన 20 మంది నాయకులు మంగళవారం ఉదయం ఎండాడలో బస వద్ద జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఎం పరిష్కరించదగిన సమస్యలనే వారు ప్రస్తావించారు. విజయనగరం జిల్లా గర్భాంలో మాంగనీస్ గనులను, పక్కనే సారిపల్లిలో ఇసుక గనుల లీజు కాలం ముగిసిపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటిని రెన్యువల్ చేయడం లేదు. వాటిని త్వరగా రెన్యువల్ చేయాలని నాయకులు కోరగా, వాటిని రెన్యువల్ చేయలేమని పరోక్షంగా స్పష్టంచేశారు. బొగ్గు కొరత వల్ల తాము ప్రతి నెల 80 కోట్ల నుంచి రూ.90 కోట్ల విద్యుత్ వినియోగిస్తున్నామని, అందుకు ఏ నెలకా నెల చెల్లించాలని ఈపీడీసీఎల్ నోటీసులు ఇస్తూ ఒత్తిడి పెడుతోందని, వాటిని వాయిదాలో చెల్లించడానికి అనుమతించాలని ఉక్కు నాయకులు కోరారు. దానికీ సీఎం నిరాకరించారు. 'డిస్కమ్‌లకు రూ.లక్ష కోట్ల అప్పులు ఉన్నాయి. మీరు కాకపోతే బిల్లులు సకాలంలో ఇంకెవరు కడతారు?' అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నాయని, ఈ నెల 50 శాతం జీతాలే ఇచ్చారని, సంస్థ నష్టాల్లో ఉందని నాయకులు వివరించగా....జగన్ స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా? అంటూ రెండు మూడుసార్లు రెట్టించి అడిగారు. దాంతో నాయకులు అవాక్కయ్యారు. 2020-21 ఆర్థిక సంవత్సరం తరువాత వరుసగా నష్టాలు వస్తున్నాయనీ, ఇప్పటికి రూ.6 వేల కోట్ల నష్టాల్లో ఉంటే..ఆ విషయమే తెలియదన్నట్టుగా జగన్ మాట్లాడడం వారు జీర్ణించుకోలేకపోయారు.స్టీల్‌ప్లాంటు సమస్యలు పరిష్కారం కావాలంటే...మీరు ఎన్డీయే అభ్యర్థులను ఓడించాలి. ఎన్డీయేకు మెజార్టీ సీట్లు రాకపోతే వైసీపీ ఎంపీల మద్దతు అవసరమవుతుంది. అలా జరిగితే... ఒడిశా నుంచి ఐరన్‌ఓర్ సరఫరాకు ఏకంగా పైపులైన్ వేయించేస్తా' అని జగన్ అన్నారు. ఇదంతా 'చేతిలో ఉన్న చిల్లిగవ్వ ఇవ్వడుగానీ బంగారం ముద్దలు పెడతాడంటా' అన్నట్లుగా ఉందని కార్మిక నేతలు వెనుదిరిగారు.

## టిప్పర్‌పై వెళ్లి నామినేషన్

- చంద్రబాబు వ్యాఖ్యలకు కౌంటర్‌గా వీరాంజనేయులు కౌంటర్

అనంతపురం, ఏప్రిల్24(శ్రీచక్ర) :

ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. నామినేషన్ల పర్వం గురువారంతో ముగియనున్న నేపథ్యంలో ఒకవైపు ప్రచారం, మరొక వైపు నామినేషన్లతో నేతలంతా బిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలో అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గ అభ్యర్థి వీరాంజనేయులు వినూత్న రీతిలో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. టిప్పర్ నడుపుకుంటూ భారీ ర్యాలీతో వెళ్లి వీరాంజనేయులు నామినేషన్ దాఖలు చేశారు.ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. గతంలో వీరాంజనేయులును ఉద్దేశించి టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ గా టిప్పర్లో వెళ్లి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎస్సీ రిజర్వ్ అయిన సింగనమలలో సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మావతిని కాదని వీరాంజనేయులుకు టికెట్ కేటాయించటంపై బాబు వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. గతంలో వీరాంజనేయులు పద్మావతి భర్త వద్ద టిప్పర్ డ్రైవర్ గా పని చేసి ఆ తర్వాత సర్పంచ్ గా గెలిచాడు. నామినేషన్ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు పేదలంటే చిన్నచూపని, అందుకే డ్రైవర్ కు టికెట్ ఇవ్వడంపై హేళనగా మాట్లాడారని అన్నారు. సామాన్యుడిని అసెంబ్లీకి పంపాలన్న జగన్ ఆశయాన్ని నెరవేర్చేందుకు సింగనమల ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు

## మే 24 నుండి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

- ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు ఫీజు చెల్లింపు

హైదరాబాద్, ఏప్రిల్24(శ్రీచక్ర) :

తెలంగాణలో మే 24 నుండి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జూన్ ఒకటో తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఫస్ట్ ఇయర్ పరీక్షలు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు సెంకడియర్ పరీక్షలు జరగనున్నాయి. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజును ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు ఆయా కాలేజీల్లో స్వీకరించనున్నారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించి కూడా ఇదే సమయంలో ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ కోసం ఒక్కో పేపర్‌కు రూ. 100, రీకౌంటింగ్‌కు ఒక్కో పేపర్‌కు రూ. 600 చెల్లించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 24వ తేదీ ఉదయం ఇంటర్ ఫస్ట్, సెంకడియర్ ఫలితాలను అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది 9.80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఫస్టియర్ లో 60.01 శాతం, సెకండియర్ 64.19 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. రంగారెడ్డి జిల్లా టాప్ లో నిలిచింది. 2023 ఫలితాలతో పోల్చితే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం స్వల్పంగా తగ్గింది.

## ఇంటర్‌లో ఫెయిల్

ఇద్దరు అమ్మాయిల బలవన్మరణం

హైదరాబాద్, ఏప్రిల్24(శ్రీచక్ర) :

తెలంగాణలో ఇంటర్ ఫస్ట్, సెకండియర్ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. అయితే కొంతమంది విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడుతున్నారు. తాజాగా ఇంటర్ ఫెయిల్ అయినందుకు ఇద్దరు అమ్మాయిలు తనువు చాలించారు. మెదక్ జిల్లా శేరిపల్లిలో ఇంటర్ సెకండియర్ బాలిక పంబాల రమ్య ఉత్తీర్ణత సాధించలేదు. మనస్తాపానికి గురైన ఆమె.. గ్రామ శివారులో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. ఖమ్మం జిల్లా ముదిగొండలో వాకదాని వైశాలి (17) ఇంటర్ ఫస్ట్ ఈయర్ చదువుతుంది. ఫలితాల్లో ఒక సబ్జెక్టు ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఫెయిలైతే సప్లిమెంటరీలో పాస్ కావొచ్చు కానీ జీవితం తిరిగి రాదంటూ లెక్చరర్లు చెబుతున్నారు.

## కోమటిరెడ్డికి మంచి భవిష్యత్ ఉంది

- సిఎం రేవంత్ వ్యాఖ్యల్లో నిజం ఉంది
- మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

నల్లగొండ, ఏప్రిల్24(శ్రీచక్ర) :

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి భవిష్యత్తులో సీఎం అయ్యే అర్హత ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా అన్నారు. ఆయనకు కాంగ్రెస్‌లో మంచి భవిష్యత్ ఉందన్నారు. వెంకట్‌రెడ్డికి సీఎం అయ్యే అర్హత ఉందంటూ భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నట్లు ఆయన చెప్పారు. నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డికి భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయన్నారు. కోమటిరెడ్డిని చూస్తే తనకు అసూయ కలుగుతుందన్నారు. కేంద్రం నుంచి రూ.700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మాణం,రూ. 280 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణం ,రూ. 400 కోట్లతో నల్గొండ మున్సిపల్ అభివృద్ధి చేస్తున్నాడన్నారు. అయితే అదే వేదికపై ఉన్న వెంకట్‌రెడ్డి తనపై ఉత్తమ్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తనకు ముఖ్యమంత్రి పదవిపై ఆశ లేదన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి ఉంటారని స్పష్టం చేశారు. తన పట్ల అభిమానంతో ఉత్తమ్ అలా మాట్లాడారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. నల్గొండ లో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్ దక్కదని ఉత్తమ్? అన్నారు. బీజేపీ తెలంగాణ కు చేసింది ఏమీ లేదని, వారికి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మోడీ నాయకత్వంలో ప్రజలకు అనాయ్యం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడం దండగన్నారు. ఎన్నికల తర్వాత ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకరమన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదన్నారు. ఎస్ఎల్‌బీసీ, డిండి, బీ వెల్లెంలతో పాటు పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. మిల్లర్లు తక్కువ ధరకు వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## వైఎస్‌ను తిట్టిన బొత్స పితృసమానులా

- జగన్‌కు ఉరిశిక్ష వేయాలన్న బొత్స మాటలు మరిచారా
- ఇప్పుడు కేబినేట్‌లో ఉన్న వారంతా వ్యతిరేకులే
- హామీలను అమలు చేయకుండా మభ్య పెట్టిన జగన్
- రేపల్లె సభలో జగన్‌పై షర్మిల ఘాటు విమర్శలు

గుంటూరు, ఏప్రిల్24(శ్రీచక్ర) :

వైఎస్ రాజశేఖర్ రెడ్డిని, విజయమ్మను గతంలో తిట్టిన బొత్స సత్యనారాయణ ఇప్పుడు తండ్రి సమానులని జగన్ అనడంపై షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వార్త పేపర్లో చూశాక తనకు బాధ కలిగిందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని రేపల్లె నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారసభ నిర్వహించారు. ఈ సభలో జగన్ పై విమర్శలు గుప్పించారు. విజయనగరంలో నిర్వహించిన బస్సుయాత్ర సభలో జగన్ బొత్సను ఓటర్లకు పరిచయం చేస్తూ.. తన తండ్రి లాంటి వాడన్నారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్న బొత్స సత్యనారాయణ జగన్ తో పాటు విజయమ్మ, వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కూడా విమర్శించారు. తర్వాత వైసీపీలో చేరారు. ఆ మాటల్ని ఇప్పుడు గుర్తు చేసిన షర్మిల జగన్ పై విమర్శలు గుప్పించారు. ఇదే బొత్స సత్యనారాయణ రాజశేఖర్ రెడ్డిని తాగుబోతు అని తిట్టారు.. ఇదే బొత్స సత్యనారాయణ జగన్మోహన్ రెడ్డికి ఉరి శిక్ష వేయాలని కూడా అన్నారు. ఆఖరికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి భార్య విజయమ్మను కూడా బొత్స అనేక మాటలు అన్నారన్నారు. అలాంటి బొత్స . . ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి నాన్నలాంటి వారయ్యారని మండిపడ్డారు. ఒక్క బొత్స మాత్రమే కాదని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి మంత్రి వర్గంలో వైఎస్ఆర్ ను అభిమానించే వారే లేరన్నారు. వైఎస్ పై అభిమానం ఉన్న వాళ్లు.. ఆయనను గౌరవించేవారు కేబినెట్ లో లేరన్నారు. మంత్రులు అందరూ రాజశేఖర్ రెడ్డిని తిట్టిన వాళ్లేనన్నారు. వైఎస్ ను తిట్టిన వాళ్లే మంత్రులుగా ఉన్నారన్నారు. జగన్ కోసం పని చేసిన వాళ్లు ఆయనకు ఏమీ కారని.. కానీ బొత్స లాంటి వాళ్లు మాత్రం తండి సమానులయ్యారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ కోసం మూడు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన వారు.. గొడ్డలి పోట్లకు గురైన వారు ఆయనకు ఏమీ కావడం లేదన్నారు. అసలు వైఎస్ఆర్ అనే పేరులోనే వైఎస్ఆర్ లేడన్నారు. వై అంటే సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే సజ్జల రామకృష్ణారెడ్డి అని గుర్తు చేశారు. మరి వైఎస్ఆర్‌లో వైఎస్ఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. వైఎస్సార్‌ను తిట్టిన వాళ్ళకే జగన్ పెద్దపీట వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్ళందరూ తండ్రులు,అక్కలు,చెల్లెల్లు అంటూ సెటైర్ విసిరారు. నిజంగా ఆయన కోసం పని చేసిన వాళ్ళు ఈయనకు ఏమీకారన్నారు. ఆయన కోసం పాదయాత్రలు చేసిన వాళ్ళు ఏమీకారని చెప్పుకొచ్చారు. వైఎస్సార్ కోసం పని చేసి గొడ్డలి పోటుకు గురైన వాళ్ళు ఏమి కారని తెలిపారు. జగన్ గారు ఇక్కడకు వచ్చారట. హామీలు ఇచ్చారట. చెక్ డ్యాంలు కట్టి లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారట. 100 పడకల ఆసుపత్రి అన్నారట. అక్వా రైతుల కోసం ఆక్వా పార్క్ అన్నాడు. ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇస్తామని చెప్పారట. షిప్పింగ్ హార్బర్ కడతాం అన్నాడు. ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదు' అంటూ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు.

## వైకాపా అభ్యర్థి సింహాద్రి రమేశ్ బాబు నామినేషన్

అవనిగడ్డ ర్యాలీలో అపశృతి..

నిప్పురవ్వలు ఎగిసి ఇల్లు దగ్ధం

అవనిగడ్డ, ఏప్రిల్24(శ్రీచక్ర) :


కృష్ణా జిల్లా అవనిగడ్డలో వైకాపా అభ్యర్థి సింహాద్రి రమేశ్ బాబు నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో అపశ్రుతి చోటు చేసుకుంది. బాణసంచా నిప్పురవ్వలు పడి తెదేపా కార్యకర్త ఇల్లు దగ్ధమైంది. అయితే, ఈ ఘటన యాదృచ్ఛికంగా జరిగిందా? లేక కక్షపూరితంగా చేశారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అవనిగడ్డ ప్రధాన రహదారికి సమీపంలో తెదేపా కార్యకర్త యాసం వెంకటేశ్వరరావు, అతని పెదనాన్న కుటుంబసభ్యులు కలిసి ఒకే ఇంట్లో నివాసముంటున్నారు. ఆ ఇల్లు ప్రభుత్వ స్థలంలో ఉందని, గత రెండేళ్లుగా ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు వైకాపా నాయకుల ప్రోద్బలంతో గ్రామపంచాయితీ, రెవెన్యూ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆ స్థలంలో ఉన్న మరుగుదొడ్లు తొలగించారు. దీంతో వెంకటేశ్వరరావు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. కోర్టు స్టే ఇచ్చిన తర్వాత కూడా స్థలం స్వాధీనం చేసుకునేందుకు రెండుసార్లు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో బుధవారం వైకాపా ఎమ్మెల్యే సింహాద్రి రమేశ్ బాబు నామినేషన్ ర్యాలీ సందర్భంగా వైకాపా శ్రేణులు కాల్చిన బాణసంచా ఆ ఇంటిపై పడి పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో ఉన్న రూ.2లక్షల విలువైన గ్రానైట్, టైల్స్, ఏడు తులాల బంగారం, రెండు కుటుంబాలకు చెందిన ఫర్నిచర్ పూర్తిగా కాలిపోయాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు అదుపు చేశారు.

# మత రాజకీయాలకు స్వస్తి పలకాలి

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్
- వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన బుధవారపేట యువకులు

**కర్నూలు, ఏప్రిల్ 24(శ్రీచక్ర):**

మత రాజకీయాలు పక్కనపెట్టి కర్నూలు అభివృద్ధి కోసం అందరూ ఏకం అవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. బుధవారం బుధవారపేటలోని అమీన్ బాషా దర్గా ప్రాంతానికి చెందిన వాజిద్, బాషా, ఇమ్రాన్, తదితరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము 40 ఏళ్లుగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. కర్నూలు ప్రజల కష్టాలు తీర్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తాను రాజకీయాల్లో ఉన్నట్లు తెలిపారు. ప్రత్యర్థి పార్టీల నాయకులు ఎలాంటి విజన్ లేకుండా కేవలం కులం పేరుతో ఓట్లు అడుగుతున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ఉచిత ఇసుక విధానం అమలవుతుందన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ రామాంజనేయులు, నరసింహులు, క్రాంతి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నుంచి వైసీపీలోకి 10 కుటుంబాలు



**మంత్రాలయం, ఏప్రిల్ 24, (శ్రీచక్ర) :**

ఉరుకుంద గ్రామపంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ నుంచి గట్టూరి బ్రదర్స్ తో పాటు దాదాపు పది కుటుంబాలు శ్రీ ఉరుకుంద ఈరన్న దేవస్థానం చైర్మన్ ఆర్ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి బుధవారం ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి సమక్షంలో వైయస్సార్సీపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత దశబ్ద కాలంగా పేద ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదు కానీ ఈరోజు జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు కు ఆకర్షితులై పార్టీలో చేరాం అన్నారు. తదనంతరం పార్టీలో చేరిన వారిలో గట్టురి పెద్ద నరసింహులు , గటూరి పెద్ద ఈరన్న, గట్టూరి చిన్న వీరన్న, గట్టూ రవికుమార్, గట్టూరి లక్ష్మన్న, మెలిగిరి నాగరాజు, సాలి బసప్ప కుమారుడు మేలగిరి ఈరన్న, కట్ట కిష్టప్ప, కురువ మారన్న, చాకలి ఆల్లప్ప, బేగారి నర్సింహులు, బేగారి అల్లప్ప తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలంతా వైసిపి వైపే, విజయం వైసిపిదే

**గంటా రమణయ్య**



**పామూరు, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన మంచిని ఎవరు మరవరు అని, లబ్ధి పొందిన ప్రతి ఓటరు, ప్రతి కుటుంబం వైసిపి వెంట నడుస్తుందని అని స్పష్టం చేసిన వైసీపీ నాయకులు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి గంటా రమణయ్య. నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ తుది నిర్ణయం తీసుకునేది ఓటర్లేనని, ఓటర్లు ఎప్పుడు మంచిని వదులుకొని చెడు వైపు వెళ్లరని ఆయన అన్నాడు. గ్రామాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ప్రతి గడపలో ఒకటే మాట వినపడుతుంది అని ప్రతి మహిళ మేమంతా జగనన్నకు అండగా నిలుస్తామని అంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో మరొకసారి 134 స్థానాలతో వైసిపి ప్రభుత్వం రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.


**గంటా ఆధ్వర్యంలో పలువురు వైసీపీలో చేరిక**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు టిడిపి కార్యకర్తలు బుధవారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు గంగసాని హుస్సేన్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, యాదాల వెంకట సాయికిరణ్ ల సమక్షంలో టిడిపిని వీడి వైసిపి తీర్థం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ ఉగ్ర నామినేషన్ కు వేలాదిగా తరలివచ్చిన టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులకు ధన్యవాదములు

**తడికమళ్ళ వెంకట కృష్ణ సుబ్బారావు**

**కనిగిరి /పామూరు, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**



కనిగిరి నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి, ముఖ్యంగా పామూరు మండలం నుంచి వందలాది వాహనాలతో డాక్టర్ ఉగ్రకు సంఘీభావంగా, మద్దతుగా నిలిచిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు కనిగిరి నియోజకవర్గం తెలుగు అధ్యక్షులు, ఆర్యవైశ్య ప్రముఖులు తడికమళ్ళవెంకటకృష్ణ సుబ్బారావు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధిని కోరే ప్రతి ఒక్కరూ, కులమతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని ఆయన సూచించారు.

## ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్‌కు తరలిన దారపనేని మిత్రులు



**పామూరు, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మిత్రమండలి సారథ్యంలో ఎన్డీఏ కూటమి కనిగిరి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లిన తూర్పు కోడిగుడ్లపాడు టిడిపి శ్రేణులు. టిడిపి జెండా ఊపి కాన్వాయ్ ను ప్రారంభించిన తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చెనికల మాల కొండయ్య (పెద్దాయన) మిరియం సుబ్బరాయుడు బ్రదర్స్, దారపనేని రాజేంద్ర ప్రసాద్, చెనికల మల్లికార్జున,దారపనేని దేవరింటి కృష్ణ, నూతంగి నారాయణ బ్రదర్స్ , నూతంగి లక్ష్మీనారాయణ, నూతంగి సూర్యనారాయణ, నూతంగి నరసింహారావు,సింగిల్ విండో మాజీ డైరెక్టర్ దేవరకొండ చెన్నకేశవులు, మాజీ ఉప సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు, మాజీ ఉపసర్పంచ్ అద్దంకి బాల నాగయ్య, బొడ్డు వెంకటేశ్వరరావు, గడుపుటీ వెంకటేశ్వరరావు, మానం మల్లికార్జున రావు, బొడ్డు సుధాకర్ బ్రదర్స్, మానం రంజిత్ కుమార్, ఇర్ల రాజా, రమేష్, వెంగళరావు, వెంకటేష్, శ్రీను, బండారు వెంగయ్య, ఇర్ల జంగమయ్య, చెరయ్య, తాళ్లూరి బ్రదర్స్, తాతపూడి బ్రదర్స్, టిడిపి శ్రేణులు డాక్టర్ఉగ్ర నరసింహారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ భారీ సంఖ్యలో నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

## దద్దాల నామినేషన్ ను జయప్రదం చేయండి. గంగసాని హుస్సేన్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, షేక్ చాంద్ బాషా, యాదాల వెంకట సాయి కిరణ్, చప్పిడి అజయ్




**పామూరు, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం 9:00 గంటలకు కనిగిరిలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని పామూరు మండలం వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25వతేదీ గురువారం కనిగిరిలోని వైయస్సార్ పార్టీ కార్యాలయం నుండి నామినేషన్ వేసేందుకు ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి అలానే పామూరు మండలం నుండి అత్యధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసీపీ నాయకులు కోరారు. జగనన్న సంక్షేమ పాలన సాగాలంటే కనిగిరి లో దద్దాల నారాయణ ఎమ్మెల్యే గా గెలిపించాలని అన్నారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్ రెడ్డి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, యాదాల వెంకట సాయి కిరణ్, చప్పిడి అజయ్,షేక్ చాంద్ బాషా బుజ్జి భాయ్, పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, చల్లా సుబ్బారావు, గట్ల విజయభాస్కర్ రెడ్డి పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీని నుంచి వైస్సార్సీపీ లోకి చేరిన బూదూరు లక్ష్మికాంతం రెడ్డి బ్రదర్స్

- వై. బాలనాగిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తాం



**మంత్రాలయం, ఏప్రిల్ 24,(శ్రీచక్ర) :**

టీడీపీ కంచుకోటకు చిరునామా గా మారిన మంత్రాలయం మండలం బూదూరు గ్రామం టీడీపీ కి చెందిన సీనియర్ నాయకులు ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బూదూరు లక్ష్మికాంతం రెడ్డి వారి సోదరులు మల్లికార్జున రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సి రెడ్డి, లక్ష్మి రెడ్డి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ విక్రమ్ సింహా రెడ్డి తో పాటు 300 కుటుంబాలు టీడీపీ ని నుంచి వైస్సార్సీపీ లోకి చేరారు. పార్టీలోకి చేరిన వీరికి టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామరెడ్డి వైస్సార్సీపీ నేతలు జి. భీమారెడ్డి, సి. వి. విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం యంగ్ అండ్ డైనమిక్ లీడర్ విక్రమ్ సింహా రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధికి అకార్షితులై పార్టీ లోకి చేరడం జరిగిందని మే 13 వ తేదీన జరిగే ఎన్నికల్లో వై. బాలనాగిరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు గ్రామంలో వెలసిన లక్ష్మమ్మవ్వ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి మల్లికార్జున రెడ్డి ఇంటి వరకు ఊరేగింపు నిర్వహించారు. గజమాలతో వై. సీతారామిరెడ్డిని సన్మానం చేసి శాలువ కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యాకోబ్, వెంకటేశ్వర్లు, కాంతప్ప, నల్లన్న తో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టి.జి భరత్ నామినేషన్

**కర్నూలు, ఏప్రిల్ 24(శ్రీచక్ర):**



కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా నేడు టి.జి భరత్ నామినేషన్ వేయనున్నారు. గురువారం ఉదయం 8:30 గంటలకు పెద్ద మార్కెట్ వద్ద నుండి భారీగా ర్యాలీ చేపట్టనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ పెద్ద మార్కెట్, అంబేద్కర్ సర్కిల్, జిల్లా కోర్టు, కొత్తపేట నాలుగు రోడ్లు, శ్రీలక్ష్మీ స్కూల్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు సాగుతుందని పేర్కొన్నారు. తెదేపా, జనసేన, బీజేపీ శ్రేణులు, టి.జి అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## 2029లో మా అన్న వై. ప్రదీప్ రెడ్డే నిలబడతారు

- కోసిగి కి పూర్తి స్థాయిలో నీరు ఇచ్చేంత వరకు అడుగు పెట్టను.
- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అవుతా లేకపోతే సామాన్య కార్యకర్తగా పని చేస్తా
- యువతకు పెద్దపీట వేస్తా : బి వై. ధరణీరెడ్డి



**మంత్రాలయం, ఏప్రిల్ 24,(శ్రీచక్ర) :**

2029లో మా అన్న వై. ప్రదీప్ రెడ్డే ఎమ్మెల్యే గా నిలబడతారని, అన్న ను గెలిపించి చూపిస్తానని వైస్సార్సీపీ యువ నేత వై. ధరణీరెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ఆయన రాఘవేంద్ర సర్కిల్ లో నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. యువతకు పెద్దపీట వేస్తానని హామీ ఇచ్చారు. కోసిగి కి ఇచ్చిన మాట ప్రకారం పూర్తి స్థాయిలో నీరు ఇస్తేనే అడుగు పెడతానని లేకపోతే అడుగే పెట్టనన్నారు. అయితే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అవుతా లేకపోతే సామాన్య కార్యకర్తగా పని చేస్తానని తెలిపారు. ఈ సారీ మాటలు లేవు మాట్లాడుకోవడాలు లేవని ప్రతి ఒక్కరూ వారికి కావాల్సింది చేసుకోవచ్చని మీరు అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. 13వ తేదిన జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బివై. రామయ్య కి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మా నాన్నకు ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు మా నాన్న వై. బాలనాగిరెడ్డి ని గెలిపించుకుని అభివృద్ధి చేస్తే మా అన్న గెలుపు కోసం కష్టపడాల్సిన పరిస్థితి ఉండదన్నారు.

గురువారం । ఏప్రిల్ । 25 । 2024
Thursday । 25 । April । 2024
email: sreechakratelugu@gmail.com

శ్రీచక్ర కడప/రాజమండ్రి /నెల్లూరు

## ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సిజిల్లా డైరెక్టర్‌గా పి. వెంకటేశ్వర్లు నియామకం

**కడప, ఏప్రిల్ 24(శ్రీచక్ర):**



సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కడప జిల్లా డైరెక్టర్ గా పి. వెంకటేశ్వర్లు ను జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ నియమించారు. బుధవారం కడప జిల్లా కార్యాలయంలో నియామక పత్రం, గుర్తింపు కార్డును అందచేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ కాపాడాలన్నారు. డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ గారి ఆశయ సాధనుకు కృషి చేయాలనీ సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే తమకు పిర్యాదు పత్రాలు అందిస్తే జాతీయ మానవ హక్కుల కమీషన్ లో తాము కేసు ఫైల్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా డైరెక్టర్ గా తనకు అవకాశం ఇచ్చినందుకు జాతీయ ఛైర్మెన్ కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన ఈ గొప్ప అవకాశన్ని సద్వినియోగం చేసుకొని భాధ్యతాయుతంగా పని చేసి తమ సంస్థ ద్వారా భాధితులకు అండగా ఉంటానని ప్రమాణం చేశారు.

## మమతా బెనర్జీ గుండాలను తలకిందులుగా వేలాడదీస్తాం

- మమతా బెనర్జీపై అమిత్‌షా తీవ్రస్థాయిలో విమర్శలు

**రాయ్‌గంజ్, ఏప్రిల్ 24(శ్రీచక్ర):**

కేంద్రమంత్రి అమిత్ షా, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన అమిత్ షా, మమతా బెనర్జీ వైఫల్యాలను ఎండగట్టారు. సీఏఏ చట్టం ప్రకారం హిందూ శరణార్థులందరికీ పౌరసత్వం లభిస్తుందని ఆయన చెప్పారు. రాయ్‌గంజ్ నుంచి బీజేపీ ఎంపీగా పోటీ చేస్తున్న కార్తీక్ పాల్‌కి మద్దతు ఇచ్చేందుకు ఆయన బెంగాల్ వచ్చిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. 019లో రాయ్‌గంజ్ సీటును బీజేపీ గెలుచుకుంది. ఉత్తర బెంగాల్ స్థానం నుంచి తృణమూల్ ఎమ్మెల్యే కృష్ణ కళ్యాణిని పోటీకి దింపింది. రాష్ట్రంలోకి చొరబాట్లను మమతా బెనర్జీ ఆపనలేదని, చొరబాట్లను ఆపే సత్తా మోడీకి మాత్రమే ఉందని ఆయన అన్నారు. గతసారి మీరు 18 సీట్లు ఇస్తే మోడీ రామమందిరాన్ని ఇచ్చారు, ఈసారి మాకు 35 సీట్లు ఇవ్వండి, చొరబాట్లను ఆపుతాం అని అమిత్ షా అన్నారు. ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రంలో సంచలనంగా మారిన సందేశ్‌ఖాలీ అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

# అమలాపురం పార్లమెంటు స్థానానికి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా హరీష్ మాధుర్ నామినేషన్ దాఖలు!









- ఎనిమిది మంది అభ్యర్థులు 12 సెట్లు నామినేషన్లు దాఖలు.
- కాంగ్రెస్ అభ్యర్థిగా జంగా గౌతమ్ నామినేషన్లు దాఖలు.
- కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**రామచంద్రపురం, ఏప్రిల్24(శ్రీచక్ర) :**

అమలాపురం పార్లమెంటు స్థానానికి దివంగత లోక్ సభ స్పీకర్ తనయుడు గంటి హరీష్ మాధుర్ కూటమి ఉమ్మడి పార్టీల్లో టీడీపీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం సైతం కోలాహలంగా కొనసాగింది. 6వ రోజు అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వివిధ రాజకీయ పార్టీలు,స్వతంత్రులుగా 8 మంది అభ్యర్థులు మొత్తం 12 సెట్స్ నామినేషన్లు పత్రాలను జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, అమలాపురం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హిమాన్షు శుక్లా కి దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 07 అమలాపురం(ఎస్సీ) పార్లమెం టరీ సభ్యుని స్థానానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున జంగా గౌతమ్ మూడు సెట్ల నామినేషన్ పత్రాలను, రిపబ్లిక్ పార్టీ తరపున గిడ్డి జ్ఞాన ప్రకాశరావు ఒక సెట్టు నామినేషన్ పత్రాలను, జై భీమ్ రావు పార్టీ తరపున యాలంగి రమేష్ రెండు సేట్లు నామినేషన్లు, తెలుగు నవ గర్జన పార్టీ తరపున నాగబాబు కాట్రు ఒక సెట్ నామినేషన్ పత్రాలు, కూటమి ఉమ్మడి పార్టీలలో తెలుగుదేశం తరపున గంటి హరీష్ మాధూర్ రెండు సెట్స్ నామినేషన్ పత్రాలను, జాతీయ జనసేన తరపున జిల్లెల రమేష్ ఒక సెట్ నామ పత్రాలను, స్వతంత్ర అభ్యర్థి గా మాకే దేవే ప్రసాద్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ఏ తరపున కాప కళ్యాణ్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి స్థానిక పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హిమాన్షు శుక్లాకి అందజేశారు.కాగా ఇక్కడ ఈపార్లమెంటు నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ కావడం తెలిసిన విషయమే.

# కోనసీమలో కోలాహలంగా కొనసాగుతున్న నామినేషన్ల సమీకరణ పర్వం!














- వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా మండపేటలో తోట త్రీమూర్తులు నామినేషన్ దాఖలు!
- ఏడు నియోజకవర్గల్లో 44 మంది అభ్యర్థులు 51సెట్లు నామినేషన్లు దాఖలు
- రామచంద్రపురంలో ఉమ్మడి అభ్యర్థి సుభాష్ మరో సెట్ నామినేషన్ దాఖలు
- తోట తనయుడు పుద్విరాజ్ వైసిపి తరపున మరో రెండు సెట్లు దాఖలు
- కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**రామచంద్రపురం, ఏప్రిల్24(శ్రీచక్ర) :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం బుధవారం పలు ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు కూడా కోలాహలంగా నామినేషన్లు దాఖలు పర్వం కొనసాగింది. 6 వ రోజు ఏడు అసెంబ్లీ నియోజకవర్గా ల పరిధిలో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్రులుగా 44 మంది అభ్యర్థులు మొత్తం 51నామినేషన్లు పత్రాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. 42-రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బుధవారం ఆర్డీవో కార్యాలయంలో కూటమి తెలుగుదేశం తరపున వాసంశెట్టి సుభాష్ ఒక సెట్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున కోట శ్రీనివాసరావు ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా యర్రంశెట్టి వీర వెంకట సత్యనారాయణ రామరాజు ఒక సెట్, మరో స్వతంత్ర అభ్యర్థి మడికి చంద్రశేఖర్ ఒక సెట్టు- నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎస్ సుధాసాగర్ కిఅందజేశారు. అలాగే 43- ముమ్మిడివరం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి వైయస్సార్సీపి తరపున పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ఒక సెట్, వైయస్సార్సీపి తరపున పొన్నాడ నీరజ ఒక సెట్ , కూటమి తెలుగుదేశం తరపున దాట్ల పార్వతీదేవి ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా చీకురుమిల్లి రవికుమార్ ఒక సెట్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున పలేపు లక్ష్మి ఒక సెట్టు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున మరో అభ్యర్థి పలేపు ధర్మారావు, ఒక సెట్ తెలుగు నవగర్జన పార్టీ తరపున మల్లాడి కృష్ణారావు ఒక సెట్, బహుజన సమాజ్ పార్టీ తరపున వాకపల్లి భీమారావు ఒక సెట్ పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున రాగిరెడ్డి మహాలక్ష్మి ఒక సెట్ రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున దడాల రామకృష్ణ ఒక సెట్ నామ పత్రాలను రిటర్నింగ్ అధికారి, కోనేరు రంగారావు కమిటీ ప్రత్యేక ఉప కలెక్టర్ వి మదన మోహన్ రావు కు అందజేశారు. 45- రాజోలు(ఎస్సీ)అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున సాకా వరప్రసాదరావు ఒక సెట్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున సరేళ్ళ ఉషారాణి ఒక సెట్. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున మరో అభ్యర్థి సరేళ్ళ ప్రసన్న కుమార్ రెండు సెట్స్. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపు,సాక వరప్రసాద్ ఒక సెట్ నామ పత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ , రిటర్నింగ్ అధికారి ఎస్ నుపూర్ అజయ్ కి అందజేశారు అదేవిధంగా 47- కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బుధవారం కూటమి తెలుగుదేశం తరపున బండారు సత్యానందరావు మూడు సెట్లు, కూటమి తెలుగు దేశం తరపున మరో అభ్యర్థి బండారు కమల రాణి ఒక సెట్, , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున రౌతు ఈశ్వరరావు రెండు సెట్ల ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున మరో అభ్యర్థి రౌతుకాశీ విశ్వనాథం ఒక సెట్, జై భారత్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున సత్యాల అరుణ కిరణ్ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా ఇమ్మానుయేల్ కుమార్ ఇసుక పట్ల ఒక సెట్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున దడాల చందర్రావు నామ పత్రాలు రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ జివివి సత్యనారాయణ తెలిపారు. అలాగే 46- పి.గన్నవరం (ఎస్సీ ) అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బుధవారం పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున ఖండవిల్లి సురేంద్ర ఒక సెట్, బహుజన సమాజ్ పార్టీ తరపున కొల్లా బత్తుల సత్య నారాయణ ఒక సెట్ స్వతంత్ర అభ్యర్థిగా గిడ్డి ఆనందరావు ఒక సెట్లు నామ పత్రాలను రిటర్నింగ్ అధికారి జడ్పీ సీఈవో ఏ శ్రీరామ చంద్రమూర్తికి అందజేశారు.అదేవిధంగా 44- అమలాపురం(ఎస్సీ)అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి స్వతంత్ర అభ్యర్థిగా చిట్టి గూల్ల వీర వెంకట సత్యనారాయణ ఒక సెట్, మరో స్వతంత్ర అభ్యర్థిగా పరమట శ్యాం కుమార్ ఒక సెట్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున అయితా బత్తుల కుమార్ సింగ్ ఒక సెట్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున మరో అభ్యర్థి అయితా బత్తుల సుభాషిని ఒక సెట్టు, జై భారత్ నేషనల్ పార్టీ తరపున దేవరపల్లి రాజీవ్ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా బీర రామారావు ఒక సెట్, మరో స్వతంత్ర అభ్యర్థిగా వారసాల సత్యనారాయణ ఒక సెట్ నామ పత్రాలు రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ జి కేశవర్ధన రెడ్డి కి అందజేశారు. అలాగే 48- మండపేట అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి బుధవారం స్వతంత్ర అభ్యర్థిగా కోన సూర్య భాస్కర్ రావు ఒక సెట్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున కామన ప్రభాకర్ రావు ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా మార్ని సత్యనారాయణ ఒక సెట్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున మరో అభ్యర్థి కామన సత్యవాణి ఒక సెట్ ,వైయస్సార్సీపి తరపున తోట త్రిమూర్తులు రెండు సెట్లు, వైయస్ఆర్సీపీ తరపున మరో అభ్యర్థి తోట పృధ్వీరాజ్ రెండు సెట్లు తెలుగుదేశం తరపున వేగుళ్ళ జోగేశ్వరరావు రెండు సెట్లు, తెలుగు దేశం తరపున మరో అభ్యర్థి వల్లూరు సాయికుమార్ ఒక సెట్ స్వతంత్ర అభ్యర్థిగా రాయుడు శ్రీనివాస్ ఒక సెట్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున నల్ల చిన్నారావు ఒక సెట్ నామ పత్రాలు రిటర్నింగ్ అధికారి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ డివిఎస్ ఎల్లారావుకు అందజేశారు.

# అభిమానసంద్రం వెంట రాగా

- అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన విక్రమ్ రెడ్డి
- వైఎస్సార్సీపీ పాలనలో నియోజకవర్గ అభివృద్ధి

**ఆత్మకూరు, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**



ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. అపూర్వ కరాయక్రమానికి ఆయన వెంట పలువురు నియోజకవర్గ నాయకులు, వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తల ప్రజల ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేశారు. తొలుత బ్రహ్మణపల్లిలో తల్లిదండ్రుల ఆశీర్వాదం అందుకున్న అనంతరం బ్రాహ్మణపల్లిలోని రామాలయం, గంగమ్మ గుడిలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పంటవీధిలోని అంకమ్మ మాను వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ జనసందోహం నడుము జై జగన్, జై మేకపాటి నినాదాలతో ఆశీర్వదిస్తూ సాగిన ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తూ ఆర్ఓ కార్యాలయానికి చేరుకున్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సతీమణి మేకపాటి శ్రీకీర్తి, చేజర్లజడ్పీటీసీ సభ్యులు పీర్ల పార్థసారథిలతో కలసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కురబ మధులతకు నామినేషన్ పత్రాలను అందచేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఆత్మకూరు నియోజకవర్గంలో మా పార్టీ నాయకులను ప్రలోభాలకు గురిచేసి ప్రతిపక్ష పార్టీ నాయకులు వారితో తీసుకెళ్లి ప్రజలను మభ్య పెట్టేందుకు చేసిన ప్రయత్నాలు ఈ రోజు జరిగిన నామినేషన్ కు వచ్చిన ప్రజాస్పందనతో వారి ప్రయత్నాలన్ని బెడిసికొట్టినట్లుగా అయిందన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజల ఆశీర్వాదం వైఎస్సార్సీపీకే ఉందన్న విషయం మరోమారు స్పష్టమైందని, ప్రజలంది ఆశీర్వదాంతో మళ్లీ ఆత్మకూరు శాసనసభ్యునిగా గెలుపొంది ప్రజల కోసం ఈ ఐదు సంవత్సరాల కాలంలో చేస్తానని మాట ఇచ్చిన ప్రత్యేక గ్రామ మెనిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని వివరించారు. ఇంకా పెండింగ్ లో ఉన్న ప్రతి పనిని పూర్తి చేసి ప్రజలకు అభివృద్ధిని చూపిస్తామని, ఇందుకోసం ముందు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఉన్నామని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధిని చూపిస్తామని పేర్కొన్నారు. గతంలో ఇదే నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన ప్రతిపక్ష నాయకుడు కనీసం మన ప్రాంత ప్రజలకు అవసరమైన నీటిని కూడా గట్టిగా అడిగి తెచ్చుకోలేకపోయారన్నారు. ఈ నియోజకవర్గంలో ప్రభుత్వం ద్వారా జరగాల్సిన ప్రతి అభివృద్ధిని తప్పకుండా పూర్తి చేస్తామని, ప్రజల అవరాలను గుర్తించి వారికి అవసరమైన పనులన్నింటిని పూర్తి చేస్తామని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వాన్నే మళ్లీ గెలిపించి అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

# ఇంటింటికి ప్రచారం





- బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాలు ప్రజలకు వివరిస్తున్న యువ నాయకులు
- ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరిన యువ నాయకులు

**ఉదయగిరి/కొండాపురం, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

కొండాపురం మండలంలోని తూర్పు యర్రాబల్లి పంచాయతీలోని మనం వారి పల్లి గ్రామంలో రెండోవ రోజు స్థానిక తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేముల బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గత రెండు సంవత్సరాలుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ పలు సంక్షేమ పథకాలు అమలు చేశారు. ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ద్వారా గత రెండున్నర సంవత్సరం గా నియోజకవర్గ ప్రజలకు ఎంతో చేరువై ఎంతోమంది నిరుపేద బడుగు బలహీన వర్గాలకు అభాగ్యులకు, వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు ద్వారా యువతీ యువకులకు, అలాగే పలు రంగాల్లో తన వంతు సహాయ సహకారాలు అందించి నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సంక్షేమ పరమావధిగా సేవ చేస్తున్నటువంటి నాయకులు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ అని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోనూ సొంత నిధులు వెచ్చించి సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా నియోజకవర్గంలో సుమారు 150 పైచిలుకు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి మెట్ట ప్రాంత ప్రజల దాహార్తిని తీరుస్తున్న ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను వీరు ఇరువురును మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తద్వారా నియోజకవర్గంలోనూ, గ్రామంలోనూ ప్రజా సంక్షేమమే కాకుండా గ్రామాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు కృషి చేస్తారని అందుకోసం ఎమ్మెల్యేకి ఎంపీ కి రెండిటికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం వినయ్, అజయ్, తేజ,సుధీర్, సత్యం , తిరుపతి నాయుడు, అంకయ్య, మనింద్రా, హరీష్, సురేష్, రవీంద్ర, భాస్కర్ , మహేంద్ర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలంటే వైసీపీ ని గెలిపించండి

- ఇంటింటి ప్రచారంలో మేరిగ తనయుడు రేవంత్ చక్రవర్తి

**గూడూరు, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చెయ్యాలంటే మరొకసారి వైసీపీ ని గెలిపించాలని 25వ వార్డులో జరిగిన ఇంటింటి ప్రచారంలో మేరిగ మురళి తనయుడు మేరిగ రేవంత్ చక్రవర్తి ఓటర్లను ఉద్దేశించి పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నమ్మకంగా పనిచేస్తే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి గుర్తింపునిస్తారని అందులో భాగంగానే తన తండ్రి మేరిగా మురళీధర్ కి ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం జరిగిందని జగన్మోహన్ రెడ్డి నమ్మకాన్ని నిలబెడుతూ గూడూరు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడానికి తన తండ్రి కృషి చేస్తాడని మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపైన వేసి గూడూరు నియోజకవర్గం నుంచి తన తండ్రి మేరిగా మురళీధర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పర్చూరు సుబ్రహ్మణ్యం భీమవరపు నరసయ్య సంక్రాంతి జువ్వయ్య సూర్యం స్థానిక నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన కాకర్ల సురేష్..!



**ఉదయగిరి, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఈనెల 22వ తేదీ అట్టహాసంగా భారీ జన సందోహం నడుమ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా బుధవారం నాడు మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో ఉదయగిరిలోని తహసిల్దార్ కార్యాలయం నందు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కాకర్ల సురేష్ రెండో సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి కాకర్ల ప్రణీత స్థానిక మండల కన్వీనర్ బయన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆనం



- అడుగడుగునా ప్రజలు హారతి కర్పూరాలతో స్వాగతాలు

**సంగం, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం మాజీ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి నిర్వహించారు. ఆనం గ్రామంలో రావడంతో ప్రజలు భారీ సంఖ్యలో ఆర్థిక ద్వారాలతో స్వాగతం పలికారు. ఆనం మాట్లాడుతూ ప్రజలు రాక్షస పాలనకి సమర గీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని ఈ మార్పుతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ఈ పర్యటనలో భాగంగా మండలంలోని ఉడహుస్పేట. తరుణవాయి. దాసరిపాలెం. చెన్నవరపాడు. గ్రామ పంచాయతీల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలోని ఒకే కుటుంబానికి చెందినవారికి అధికారం పట్టం కట్టారని ఆయన అన్నారు.ఎన్నికలలో ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని ఆనం కోరారు.గతంలోనిరుపేదలకు సంబంధించిన వేసిన కార్డులు లక్షలాది ప్రార్థన జగన్ ప్రభుత్వ పాలనలో తొలగించారు ఆయన అన్నారు. నిరుద్యోగులకు సంబంధించి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి వారిని వారి జీవితాలను నాశనం చేశారని ఆయన అన్నారు.తెలుగుదేశం పార్టీ పాలన వస్తే వాలంటరీలకు ?10,000 జీతం ఇస్తామని ఆయన అన్నారు. వాలంటరీలకు సంబంధించిఏ ఒక్కరూ రాజీనామా చేయవద్దని ఆయన తెలిపారు. గ్రామంలో యువత ముందుకు వచ్చింది పెద్ద ఎత్తున స్వాగతం పలికిందని ఆయన ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులుదళిత సింహారెడ్డి మండల కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్.బాణా శ్రీనివాసరెడ్డి కర్నాటి రవీంద్రారెడ్డి. ఆనం ప్రసాద్ రెడ్డి. మర్రిపాడు పంచాయతీ చంద్రశేఖర్ రెడ్డి. కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. పదవ తరగతి చదువుతున్న మౌనిక అనే విద్యార్థికి అభినందనలు తెలిపారు. వచ్చేనెల 13వ తేదీ జరగనున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఒక పనికి రెండు ఓట్లు లెక్కన బ్యాలెట్ పేపర్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని. నన్ను గెలిపించాలని ఆనం రామనారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ 6 పథకాల గురించి ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా

**గూడూరురూరల్, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**



చిల్లకూరు వడ్డిపాలెం నందు స్థానిక నాయకులు పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మెన్ తానంకి నానాజీ ,చిల్లకూరు పట్టాభి రెడ్డి,కొండా రామచంద్ర రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలసి ఒక్క ఛాన్స్ వలన రాష్ట్రం ఎంత వెనుక బడిపోయిందో అని ప్రభుత్వ పాలన గురించి తెలుపుతూ,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రావాలని తెలిపుతూ,బాబు సూపర్ 6 పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను అందిస్తూ, సైకిల్ గుర్తుపై ఓటువేయాలని కోరుతున్నా... మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గం కూటమి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ సతీమణి సంధ్య రాణి స్థానికులు రామూర్తి, దినేష్, నవీన్ చంద్ర, వినోద్ కుమార్,గెడ్డి మధు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ బాబును రప్పిద్దాం

- పాశం, వెలగపల్లిలను గెలిపించుకుందాం
- గూడూరు 2వ పట్టణం 27వ వార్డులో ఇంటింట ప్రచారం నిర్వహించిన టీడీపీ, బిజెపి నాయకులు



**గూడూరు, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

గూడూరు రెండవ పట్టణం 27 వ వార్డు దిగువ వీరారెడ్డిపల్లి నందు స్థానిక టిడిపి బిజెపి నాయకులైన నూనె వాసు నాలి మధుసూదన్ దుగ్గన వినీష్ యాదవ్ ల ఆధ్వర్యంలో బాబును మల్ల ముఖ్యమంత్రిగా రప్పిద్దాం తిరుపతి ఎంపీగా వెలగపల్లి వర ప్రసాదరావుని, గూడూరు ఎమ్మెల్యేగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని గెలిపించుకుందాం అంటూ ఇంటింటి ప్రచారం నాకు శ్రీకారం చుట్టి ముమ్మరంగా కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. గతంలో బాబు చేసిన అభివృద్ధిని ఐదు సంవత్సరాలలో జగన్ విధ్వంస పాలనను ప్రజలకు వివరిస్తూ బాబు సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి ప్రచారం చేస్తూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య యూనిట్ ఇంచార్జ్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, టిడిపి వార్డు అధ్యక్ష, కార్యదర్శులు అన్నంగి సుధాకర్, బుజ్జా వెంకట సుబ్బయ్య, బిజెపి నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, బట్టా గోపి, ఈరిబోయిన గోపాలయ్య,నలగల వెంకటేశ్వర్లు, టీడీపీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు వినయ్ కుమార్, వేమసాని మురళి, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులతో సమావేశమైన ఎన్డీఏ కూటమి తిరుపతి బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు





**గూడూరు రూరల్, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

అనంతరం గూడూరు పట్టణంలోని సుంద్రమహల్ సినిమా థియేటర్ అధినేత చదలవాడ హరిబాబుని కలిసిన ఎంపీ అభ్యర్థి మర్యాదపూర్వకంగా స్వాగతిస్తూ మా గూడూరు నీ అభివృద్ధి చేశారని మీలాంటి వారు మాతో పాటు ఉంటె గూడూరు పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేసుకుంటామని మా కాపు వర్గం అంత మీకు తోడుగా ఉంటామని మంచి మెజారిటీతో గెలిపిస్తామని తెలపడంతో వారికి కాపు నాయకులకు రుణపడి ఉంటాను అని తెలిపిన వరప్రసాద్ రావు.

## స్పీకర్ రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కారు

**హైదరాబాద్, ఏప్రిల్ 24(శ్రీచక్ర):**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ను కలిసి స్పీకర్‌పై బీజేపీ నేతలు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాధవి లత కంప్లైంట్ చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల్లో గెలువడానికి విపరీతమైన ప్రయత్నాలు చేస్తుందన్నారు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి.స్పీకర్ గడ్డం ప్రసాద్ రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, కాంగ్రెస్ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి స్పీకర్ పాల్గొన్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలువడానికి అన్ని అబద్ధపు ప్రచారాలను చేస్తుందని ఆయన అన్నారు. గ్యారెంటీల ముసుగులో ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇచ్చిన ఏ గ్యారెంటీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని, బీఆర్ఎస్ తన పదేళ్ల హయాంలో ప్రజలను మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని ప్రేమేందర్ రెడ్డి అన్నారు. ప్రజలు నరేంద్ర మోడీ మరోసారి గెలవాలని కోరుకుంటున్నారని, ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ స్పీకర్ ను కూడా వాడుకుంటుందన్నారు.

# మైనారిటీల ఆత్మీయ సదస్సు

- వెయ్యిమంది మైనారిటీ నాయకుల హాజరు

**గూడూరు రూరల్, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

మైనారిటీలంతా వైసీపీ వెంటే : మేరిగ మురళీధర్ మైనారిటీల ద్రోహి చంద్రబాబు : రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు వి.ఖాదర్ బాషా మైనారిటీలకు కొండంత అండ జగనన్న : పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ముస్లింలు ప్రేమిస్తే ప్రాణాలైనా ఇస్తారు : చేవూరు విజయ్ మోహన్ రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎగిరేది వైసీపీ జండాయే: నల్లపురెడ్డి వినోద్ రెడ్డి కూటమి కట్టు కథలను నమ్మవద్దు : మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హంజా హుస్సేనీ ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తానన్న కూటమికి గుణపాఠం చెప్పాలి : మగ్దూమ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సమావేశం సూపర్ సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : మొబీన్ బాషా మాట్లాడుతున్న మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వీ. ఖాదర్ బాష మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ హాజరైన ముస్లిం మైనారిటీ నాయకులు గూడూరు నియోజకవర్గం కోట పట్టణంలోని రెడ్డి కల్యాణమండపంలో నియోజకవర్గ మైనారిటీల ఆత్మీయ సదస్సు ఎంపీటీసీ, వైసీపీ నాయకులు, ముతవల్లీల కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు మొబీన్ బాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు వీ. ఖాదర్ బాష విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో మైనారిటీల ద్రోహి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబునాయుడు మాత్రమేనన్నారు. 14 ఏళ్ల అనుభవం ఉన్న సీఎంనని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు ఈ రాష్ట్ర మైనారిటీల అభ్యున్నతికి చేసిన ఒక్క పథకం చెప్పాలని సవాల్ విసిరారు. మైనారిటీలకు సముచిత స్థానం కల్పించిన మహోన్నతుడు వైఎస్. రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన ఆశయ సాధనకోసం కృషి చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మైనారిటీలు ఎదిగేందుకు దోహదపడుతూన్నారని గుర్తు చేశారు. గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ మైనారిటీల ఆత్మీయ సమావేశానికి భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు తరలిరావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలకు పోటీలో ఉన్న తనను, గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మైనారిటీలందరూ వైసీపీ వెంటే ఉన్నారనేందుకు ఈ వేదిక చక్కటి నిదర్శనమన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి



శ్యామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మైనారిటీలకు జగనన్న కొండంత అండగా ఉన్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏ సార్వత్రిక ఎన్నికలలో ముస్లిం మైనారిటీలకు అధికశాతం అవకాశం కల్పించారన్నారు. మైనారిటీలు వైసీపీకి చెక్కుచెదరని ఓటు బ్యాంకు అని సభికుల కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. వైసీపీ మైనారిటీ.సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హంజాహుస్సేని మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పి ఉంటే ఓటెయ్యొద్దని ప్రకటించి చరిత్ర సృష్టించిన ఏకైక సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి అన్నారు. వైసీపీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. వైసీపీ సీనియర్ నాయకులు భక్తవత్సల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని జెండాలు కలిసి పోటీ చేసినా చివరకు నిలబడేది ఒక్క వైసీపీ జెండాయేనన్నారు. నియోజకవర్గ ఎన్నికల జీసీఎస్ కన్వీనర్ చేవూరు విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు నమ్మితే ప్రాణాలిస్తారన్నారు. ఎటువంటి లక్ష్యాన్నైనా కష్టపడి సాధించే తెగువ, ధైర్యం మైనారిటీల సొంతమన్నారు. ఈసారి కూడా మైనారిటీలు ఒకేతాటిపై ఉంటూ వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, మురళీధర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండీ. మగ్ధూమ్ మొహిద్దీన్ మాట్లాడుతు మైనారిటీలకు నాలుగుశాతం రిజర్వేషన్లను తొలగిస్తామని బహిరంగంగా చెప్పిన మహాకూటమిని చిత్తుగా ఓడించాలని కోరారు. వైసీపీ మైనారిటీ నాయకులు మొబీన్ బాష మాట్లాడుతూ ఎవరెన్ని చెప్పినా వైసీపీ విజయం తథ్యమన్నారు. మైనారిటీలందరూ వైసీపీ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గఫూర్, ఏ ఎంసి చైర్మన్ భక్తవత్సల రెడ్డి, సాయి రెడ్డి, జహీర్, అల్తాఫ్, అజీజ్ ఖాన్, బాబు, మొహమ్మద్ అన్వర్, జీలానీ భాయ్, కాలేష, హాషిమ్, షంషీర, సంపత్ కుమార్ రెడ్డి, రాఘవ రెడ్డి, యస్దాని, అబ్దుల్లా, ఇలియాజ్, ఖాదర్ షఫీ, అమీర్, నజీర్, సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.



## రాయబరేలిలో ప్రియాంక దిగితే...

- వరుణ్‌ను రెడీ చేసిన బిజెపి అధిష్టానం

**లక్నో,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ):**

ఉత్తరప్రదేశ్‌లోని హై ప్రొ÷ల్ సీట్లలో ఒకటైన రాయ్‌బరేలీ నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయాన్ని అటు కాంగ్రెస్ గానీ, ఇటు బీజేపీగానీ ఇంకా వెల్లడించలేదు. అయితే ప్రియాంక గాంధీ రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రియాంకకు పోటీగా నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన వరుణ్‌గాంధీని ఎన్నికల బరిలోకి దించాలని బీజేపీ నిర్ణయించింది. రాయ్‌బరేలీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసేందుకు వరుణ్‌గాంధీకి బీజేపీ తాజాగా ఆఫర్ ఇచ్చిందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే వరుణ్ తన సోదరి ప్రియాంకా గాంధీపై ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో నిర్ణయం తీసుకునేందుకు కొంత సమయం అడిగారని సమాచారం. రాయ్‌బరేలీ అభ్యర్థుల ప్యానెల్‌లో వరుణ్ గాంధీ పేరును కూడా బీజేపీ కేంద్ర నాయకత్వం చేర్చినట్లు సమాచారం. రాయ్‌బరేలీ సీటు కాంగ్రెస్‌కు కంచుకోటగా పేరొందింది. ఈసారి సోనియా గాంధీ రాజ్యసభకు వెళ్లడంతో ప్రియాంక గాంధీ ఇక్కడి నుంచి పోటీ చేస్తారనే ఊహాగానాలు జోరుగా సాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వరుణ్‌గాంధీని రంగంలోకి దించితే కాంగ్రెస్‌కు గట్టిపోటీ ఎదురవుతుందని బీజేపీ అంతర్గత సర్వేలో వెల్లడైంది. ఈ నేపథ్యంలోనే వరుణ్ గాంధీని ఇక్కడి నుంచి పోటీచేయించేందుకు బీజేపీ రంగం సిద్ధం చేసింది. ఒకవేళ వరుణ్ గాంధీ రాయ్ బరేలీ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తే, గాంధీ కుటుంబ సభ్యులు ఒకరిపై ఒకరు పోటీ చేయడం 40 ఏళ్ల తర్వాత జరుగుతున్నట్లవుతుంది. 1984 లోక్‌సభ ఎన్నికల్లో వరుణ్ గాంధీ తల్లి మేనకా గాంధీ అమేథీ నుంచి రాజీవ్ గాంధీపై పోటీ చేశారు. అప్పట్లో ఆమె ఓటమిని ఎదుర్కొన్నారు. ఆ తరువాత మేనకా గాంధీ, సోనియా గాంధీ కుటుంబాలు పరస్పరం ఎన్నికల్లో పోటీకి దిగలేదు. ప్రస్తుతం యూపీలోని సుల్తాన్‌పూర్ స్థానం నుంచి మేనకా గాంధీ మరోసారి ఎన్నికల బరిలోకి దిగారు.

## దేశ వ్యాప్తంగా మండిపోతున్న ఎండలు

- ఉదయం నుంచే భగభగమండిపోతున్న భానుడు
- ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం
- భారత వాతావరణ శాఖ పలు హెచ్చరికలు జారీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24(శ్రీచక్ర):**

దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. బయటకు రావాలంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు భగభగమండిపోతున్నాడు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా మరికొన్ని హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే ఐదు రోజుల్లో దేశ వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఎండతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. ప్రధానంగా పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార?ండ్, బీహార్‌లోని పలు ప్రాంతాల్లో వేడి పరిస్థితులు కొనసాగుతాయని వెల్లడించింది. ఇక గాలిలో అధిక తేమ కారణంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కర్నాటక, గోవా, కేరళ, పశ్చిమ బెంగాల్, బీహార్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించింది. ఏప్రిల్ 23 తేదీలో తూర్పు మధ్యప్రదేశ్‌లో రాత్రి ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది. అయితే రాత్రి పూట ఉష్ణోగ్రత ప్రమాదకరమని.. శరీరం చల్లబడేందుకు అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపింది.

## టిడిపి కూటమికి షాక్

- వైసిపిలో చేరిన కీలక నేతలు
- కండువా కప్పి ఆహ్వానించిన జగన్

**శ్రీకాకుళం,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ):**

జనం అంతా జగన్ వెంటే.. మేమంతా సిద్ధం యాత్రతో ఈ విషయం మరోసారి స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే రాజకీయంగానూ అధికార పార్టీ మరింత బలపడుతోంది. కూటమికి షాకిస్తూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. తాజాగా బస్సు యాత్రలో భాగంగా బుధవారం ఉదయం ఎచ్చర్ల నియోజకవర్గం అక్కివలస నైట్ స్టే పాయింట్ వద్ద సీఎం జగన్ సమక్షంలో ప్రతిపక్షాలకు సంబంధించిన కొందరు నేతలు తమ అనుచరగణంతో సహా వైఎస్సార్‌సీపీలో చేరారు. వీళ్లలో పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మాజీ జడ్పీటీసీ లోలుగు లక్ష్మణరావు, అలాగే పార్వతీపురం నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నేత, మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణిలు ప్రముఖంగా ఉన్నారు. పలాస నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే కొర్ల భారతి, ఆమె కుమార్తె శిరీషలు వైఎస్సార్‌సీపీలో చేరారు. విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గం భారతీయ జనతాపార్టీకి చెందిన మాజీ మంత్రి పెద్దింటి జగన్మోహనరావు, ఆయన కుమారుడు పెద్దింటి రామస్వామినాయుడు జాఖీఅఖ కండువా కప్పుకున్నారు.ఎచ్చర్ల నియోజకవర్గం రణస్థలం ఎంపీటీసీ మజ్జి గౌరి, టీడీపీ ఉపాధ్యక్షుడు మజ్జి రమేష్, మాజీ ఎంపీపీ గొర్లి విజయకుమార్, సీనియర్ నేత రామారావులు వైఎస్సార్‌సీపీలో చేరారు.సీఎం జగన్ వాళ్లకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ నాయకత్వంలో ముందుకు వెళ్లేందుకు తాము సిద్ధం అని ప్రకటించారు.


## నేడు పులివెందులలో సిఎం జగన్ నామినేషన్

**అమరావతి, ఏప్రిల్ 24(శ్రీచక్ర):**

మొదట సిద్ధం సభలు. ఆ తర్వాత మేమంతా సిద్ధం పేరిట రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర. అది ముగిసే దశకు.. మూడో విడతలో బహిరంగ సభలు.. మొత్తంగా వైఎస్సార్సీపీలో ఫుల్ జోష్ కొనసాగుతోంది. పైగా మునుపెన్నడూ లేనంతంగా పొలిటికల్ ర్యాంప్ వాక్‌తో.. అదీ ఎన్నికల వేళ సరికొత్త ట్రెండ్ సెట్ చేశారు సీఎం జగన్. ఇప్పుడు నామినేషన్ వేసేందుకు ఆయన సిద్ధం అయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం కడప జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో సీఎం జగన్ తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం గన్నవరం నుంచి బయలుదేరి సీఎం జగన్.. ఉదయం 11 గంటల ప్రాంతంలో నామినేషన్ దాఖలు చేస్తారు. అంతకుముందు.. పులివెందులలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగిస్తారు.

# జన సంద్రం మధ్య వైసిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి నామినేషన్










- **మరో నామినేషన్ దాఖలు చేసిన టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి**
- **రాఘవేంద్ర రెడ్డి వైఎస్సార్సీపీ కి వెన్ను పోటు పోడిచి టీడీపీ లోకి చేరారు.**
- **ప్రజా ఆశీస్సులతో మూడు సార్లు అసెంబ్లీలో అడుగు పెట్టా,నాల్గవ సారీ కూడా అసెంబ్లీ కి వెళ్ళడం ఖాయమని వై. బాలనాగిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు**
- **బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు ఉన్నంత వరకు తగ్గేదే'లా.**

**మంత్రాలయం, ఏప్రిల్ 24, (శ్రీచక్ర) :**

మంత్రాలయం నియోజకవర్గంలో జన సంద్రం మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థి గా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి బుధవారం నామినేషన్ పత్రాలను ఆర్వో మురళీ సార్ వద్ద దాఖలు చేశారు. అదే విధంగా పెద్దాయన టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి కూడా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి నియోజకవర్గంలోని మంత్రాలయం, కోసిగి, పెద్దకడబూరు, కౌతాళం మండలాల్లోని వైఎస్సార్సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వై. బాలనాగిరెడ్డి నినాదంతో ప్రభం'జనం' గళమెత్తారు. ముందుగా మండల పరిధిలోని రాంపురం గ్రామం నుంచి బయలుదేరిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి నేరుగా శ్రీ మఠం చేరుకుని గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అక్కడి నుంచి అబౌడీ హెూటల్ చేరుకుని పెద్దాయన వై. సీతారామిరెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి రాఘవేంద్ర సర్కిల్ వరకు ఉరేగింపు నిర్వహించారు. వై. సీతారామిరెడ్డి , వై. బాలనాగిరెడ్డి వేర్వేరుగా నామినేషన్ పత్రాలను ఆర్వో మురళీ సార్ వద్ద దాఖలు చేశారు. వైఎస్సార్సీపీ నేత లు వై. ప్రదీప్ రెడ్డి, వై. ధరణీ రెడ్డి ఆధ్వర్యంలో రాఘవేంద్ర సర్కిల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రేన్ సహాయంతో రాంపురం రెడ్డి సోదరులకు సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య గజమాల తో సన్మానం నిర్వహించారు. అనంతరం వై. బాలనాగిరెడ్డి మాట్లాడుతూ.. నా నియోజకవర్గంలోని దేవుళ్ళు, ప్రజలు, నాయకులు, కార్యకర్తల ఆశీస్సులతో మూడు సార్లు అసెంబ్లీ కి వెళ్ళడం జరిగిందని అదే తరహాలోనే నాల్గవ సారీ కూడా అసెంబ్లీ కి వెళ్ళడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాకు తోడుగా నా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఓసీ నాయకులు ఉన్నంత సేపు భయపడే ప్రసక్తే లేదన్నారు. 2019లో మాధవరం రామిరెడ్డి కి నమ్మి జగన్ మోహన్ రెడ్డి కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ఇస్తే రాఘవేంద్ర రెడ్డి ఈ రోజు వెన్నుపోటు పొడిచి టీడీపీ పార్టీ లోకి వెళ్లారని వారి స్వలాభం కోసమే బీసీ అంటున్నారు తప్పా బీసీలకు వారు చేసింది ఏమి లేదని మండిపడ్డారు. మీకు మంచి జరిగితేనే ఫ్యాన్ గుర్తు కు ఓటు వేయండి అని ధైర్యంగా ప్రజలను కోరారు. పార్టీలన్ని కూటమి పేరుతో వస్తున్నాయని ఎన్ని పార్టీలు ఒక్కటైనా నాకు మీరంతా ఉన్నంత సేపు సింహంలా సింగిల్ గానే వస్తానని ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం కు దమ్ము, ధైర్యం ఉంటే ఆలూరు లో పోటీ చేయాల్సి ఉండేదని సవాల్ విసిరారు. నీ బెదిరింపులకు ఎవ్వరూ భయపడ్డరని హెచ్చరించారు. మన నియోజకవర్గం లో కూడా 15 సంవత్సరాలు ప్రజలు ప్రశాంతంగా జీవించారని అలాంటి పాలనే మళ్లీ కోరాలని అలా కాకుండా రాఘవేంద్ర రెడ్డి కి ఓటు వేస్తే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నా ఈ ఐదేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చేశానని వచ్చేది మన ప్రభుత్వమే ఖచ్చితంగా అభివృద్ధి చేసి ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉండి ఎలాంటి విమర్శలు చేస్తున్నాడో ఆయన కే అర్థం కావడం లేదన్నారు. మన ఎంపీ బీసీ సోదరుడైన బీవై, రామయ్య ఎమ్మెల్యే గా వై. బాలనాగిరెడ్డి అయిన నాకు రెండు గుర్తు లు ఫ్యాన్ గుర్తు లే అని తప్పకుండా మే 13వ తేదిన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమరానికి మీరంతా సిద్ధమా అంటు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కోరగా సిద్ధం సిద్ధం సిద్ధం అంటు నినాదాలు చేశారు. మా కుటుంబం ఇంత ప్రేమ, అభిమానం చూపుతున్న ప్రతి ఒక్కరికి రుణ పడి ఉంటానని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి చేతులు జోడించి నమస్కరించారు. రాఘవేంద్ర సర్కిల్ నుంచి గోశాల వద్ద ఏర్పాటు చేసిన భోజన వసతి కేంద్రం వరకు నాయకులు, కార్యకర్తల మధ్య ఊరేగింపు నిర్వహించారు.

# ఎంపీ సహా ఏడు అసెంబ్లీ స్థానాల్లో గెలుస్తాం







- **వైయస్ఆర్ సిపి కర్నూలు అభ్యర్థి బి.వై. రామయ్య నామినేషన్ దాఖలు**
- **హాజరైన రీజనల్ కో ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ**

**కర్నూలు, ఏప్రిల్ 24 (శ్రీచక్ర):**

సార్వత్రిక ఎన్నికల్లో కర్నూలు లోక్‌సభతో పార్లమెంటులోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో విజయఢంకా మోగిస్తామని వైయస్ఆర్ సిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బి.వై. రామయ్య, రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకన్నా ముందు బి.వై. రామయ్య కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బి.వై. రామయ్య, రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాటు సాగిన జనరంజక పాలనలో సంక్షేమం, అభివృద్ధికి సిఎం వైయస్ జగన్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఫలితంగా పేదరిక ఆర్థికాభివృద్ధి చెందరన్నారు. ఈ అద్భుత పాలననే తమ ప్రచార అస్త్రాలు అని పేర్కొన్నారు. జగన్ మాట ఇచ్చాడంటే తప్పడని ప్రజలకు దృఢమైన విశ్వాసం ఉందని, అందుకే వైయస్ఆర్ సిపి మ్యానిఫెస్టో కోసం పేదవర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షురాలు సిట్ర సత్యనారాయణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని, ఫలితంగా వారంతా రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు ముఖ్యమంత్రికి ఇప్పుడు తోడుగా నిలబడతారన్నారు. కర్నూలు జిల్లాను మరోసారి వైయస్ఆర్ సిపి క్లీన్ స్వీప్ చేస్తుందని, అందులో ఏమాత్రం సందేహం లేదని ధీమా వ్యక్తంచేశారు.

# మే 1న డోన్‌లో చర్చకు మంత్రి బుగ్గనకు ఆహ్వానం... సిద్ధమా

- **ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి**



**కర్నూలు, ఏప్రిల్ 24(శ్రీచక్ర):**

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు ఆర్థిక సంఘం ద్వారా పంపిన నిధులు రూ.8629 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి దారి మళ్లించిన దానిపై మే 1న డోన్ లో గాంధీ విగ్రహం దగ్గర బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డిని చర్చకు ఆహ్వానిస్తున్నాము..చర్చకు సిద్ధమా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పంచాయతి రాజ్ ఛాంబర్ బిర్రు ప్రతాప్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 14,15 వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామపంచాయతీలకు కేటాయించిన రూ.8629 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి దారి మళ్ళించడం జరిగింది. ఈ విషయాన్ని మేము గల్లి నుంచి ఢిల్లీ వరకు ఉద్యమించి అనేక సందర్భాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడం జరిగింది. అందుకు సమాధానంగా ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు కరెంట్ బిల్లు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడం జరిగింది. అది పూర్తిగా అవాస్తవం, అబద్ధం. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన విషయాన్ని అబద్ధం అని నిరూపించడానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు రాష్ట్ర సర్పంచ్ల సంఘం సిద్ధంగా ఉంది. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యవర్గం తీర్మానం మేరకు మే ఒకటో తారీఖున ఆర్థిక శాఖ మంత్రి నియోజకవర్గమైన డోన్ పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర ... సర్పంచ్ల సంతకం లేకుండా ,గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా, రాజ్యాంగ వ్యతిరేకంగా ,చట్ట వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం పంపిన 8629 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం దొంగలించి దారి మళ్లించి మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజల అభివృద్ధిని అడ్డుకున్నారని. దానికి ప్రధాన కారణం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాము. కావున మీరు ఈ ఆరోపణ తప్పు అని నిరూపించడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు.

# నామినేషన్‌కు బయలు దేరిన టీడీపీ నేతలు




**కల్లూరు, ఏప్రిల్ 24(శ్రీచక్ర):**

కోడుమూర్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి బుధవారం కర్నూలులో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. కల్లూరు మండలం పెంచకలపాడు టీడీపీ నేత కె. కృష్ణ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు కె. ఎం రవి, అలిఫ్ భాష, పొట్టి రవి, చిన్న గిద్దయ్య, సురేష్, గడియ మరెన్న, గజ్జల వెంకటేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిముఖ పోటీలో మూడు పార్టీల నామినేషన్లు దాఖలు

**మంత్రాలయం, ఏప్రిల్ 24,(శ్రీచక్ర) :**

మంత్రాలయం నియోజకవర్గం కేంద్రమైన మంత్రాలయం తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం త్రిముఖ పోటీలో భాగంగా మూడు పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ముందుగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. బాలనాగిరెడ్డి, ఆయన సోదరులు




వై. సీతారామరెడ్డి రెండు నామినేషన్ల పత్రాలను, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి సతీమణి ఎన్ యశోదమ్మ, సోదరుడు ఎన్. రామకృష్ణారెడ్డి రెండు నామినేషన్ల పత్రాలను, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పి. మురళి కృష్ణ రాజు ఒక సెట్ నామినేషన్ల పత్రాలను ఆర్వో మురళి అందజేశారు.



# అన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా అబ్దుల్ సత్తార్ నామినేషన్





**కర్నూలు ఏప్రిల్ 24 (శ్రీచక్ర):**

కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం నుండి అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి. సృజనకు కు ఆయన రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు.అత్యంత నిరాడంబరంగా అబ్దుల్ సత్తార్ తన నామినేషన్ను దాఖలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపి, తెలుగుదేశం పార్టీలను కర్నూలు పార్లమెంటు ప్రజలు చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కర్నూలుజిల్లా ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి ,ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుజిల్లాకు పరిశ్రమలు తెప్పించి ,నిరుద్యోగులకు, కార్మికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. పేద బడుగు, బలహీన వర్గాలు, రోడ్డు సైడ్ వ్యాపారస్తులకు మునిసిపల్ రుసుమును రద్దు చేస్తానన్నారు. ఆక్రమణకు గురైన వక్ఫ్ భూములను పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు .కర్నూలు ప్రజల కు శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని అబ్దుల్ సత్తార్ చెప్పారు. వైఎస్ఆర్సిపి నాయకులు కేంద్రంలోని బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్ఆర్సి, సిఎ ఏ బిల్లులకు మద్దతు ఇస్తూ, వక్ఫ్ బోర్డు రద్దుకు , త్రిపుల్ తలాక్ రద్దు బిల్లు,ముస్లిం వ్యతిరేక చట్టాలన్నింటికీ పార్లమెంటులో బిజెపి ప్రవేశపెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చి ,ముస్లింలకు తీరని ద్రోహం చేసి బిజెపికి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకుని ముస్లింలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తానన్నా పల్లెత్తు మాట మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టిన టిడిపి, వైసిపిలు బిజెపితో స్వలాభం కోసం జట్టు కట్టి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కూడా కర్నూలు జిల్లాలో అధిక జనాభా ఉన్న ముస్లింలకు టికెట్లు ఇవ్వకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. ముస్లిం సోదరులందరూ ఈ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ,నిధులు ఇవ్వకుండా అన్యాయం చేసిన బిజెపికి ,దానికి కుడి, ఎడమ భుజాలుగా వ్యవహరిస్తున్న టిడిపి, వైసిపి పార్టీల అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి ,ఓడించి ,అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కర్నూలు ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు . పాతికేళ్లుగా సీనియర్ జర్నలిస్టుగా, విద్యార్థి నాయకుడిగా , ముస్లిం మైనారిటీ నాయకుడిగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ప్రజల కోసం అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన తన లాంటి యువతకు ప్రజలందరూ ఒక అవకాశం ఇచ్చి ఈ ఎన్నికల్లో ఎంపీ గా గెలిపించాలని అబ్దుల్ సత్తార్ పిలుపునిచ్చారు.తన గెలుపు కర్నూలు ప్రజలందరికి గెలుపు అవుతుందని అబ్దుల్ సత్తార్ స్పష్టం చేశారు.



# విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి

టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో హిట్ కొట్టిన ఈ కుర్ర హీరో తాజాగా మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో వస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఈ మూవీకి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అనంతరం మే 17న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 27 సాయంత్రం 4.01 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వక్‌సేన్ మరోవైపు ఃూ10లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# దీపక్ పరంబోల్‌తో అపర్ణాదాస్ ఏడడుగులు

'ఆదికేశవ'తో తెలుగువారికి సుపరిచితురాలైన నటి అపర్ణాదాస్. హీరో సోదరి పాత్రలో నటించి, ఇక్కడి ప్రేక్షకులను అలరించారు. తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 'మంజుమ్మెల్ బాయ్స్'తో ఇటీవల విజయాన్ని అందుకున్న మలయాళీ నటుడు దీపక్ పరంబోల్‌తో ఆమె ఏడడుగులు వేశారు. కేరళలోని గురువాయూర్ దేవాలయంలో బుధవారం ఉదయం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాల పెద్దలు, సన్నిహితులు ఈ వేడుకకు హాజరయ్యారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో తాజాగా నెట్టింట వైరల్‌గా మారింది. నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. 'నాన్ ప్రకాశన్'తో నటిగా తెరంగేట్రం చేశారు అపర్ణాదాస్. 2019లో విడుదలైన 'మనోహరమ్' హీరోయిన్‌గా ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే దీపక్ పరంబోల్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారి.. పెద్దల అంగీకారంతో ఇప్పుడు పెళ్లి చేసుకున్నారు. 2023లో విడుదలైన 'డాడా' అపర్ణాదాస్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె మలయాళంలో తెరకెక్కుతోన్న 'ఆనంద్ శ్రీబాల' కోసం వర్క్ చేస్తున్నారు.

# మేకపాటి నామినేషన్‌కు భారీగా తరలిన నేతలు

- **సీనియర్ నాయకులు బాదం వెంకట్ నారాయణరెడ్డి స్థానిక సర్పంచ్ వడ్లపల్లి తిరుపాల్ ఆధ్వర్యంలో**

**ఉదయగిరి/వరికుంటపాడు, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలం గణేశ్వర పురం పంచాయతీ లోని స్థానిక వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాదం వెంకట్ నారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ వడ్లపల్లి తిరుపాల్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నామినేషన్ కు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీనియర్ వైసీపీ నాయకులు బాదం వెంకట్ నారాయణ రెడ్డి, సర్పంచ్ వడ్లపల్లి తిరుపాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల వద్దకే పరిపాలన తీసుకొని వచ్చి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కృషి చేశారని అన్నారు. అలాగే నియోజకవర్గంలో మేకపాటి కుటుంబం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నారని అన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు బుధవారం నాడు నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్న కార్యక్రమానికి పంచాయతీ పరిధిలోని నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని అన్నారు. మే 13 వ తారీకున జరగనున్న ఎన్నికల్లో తమ నాయకుడు మేకపాటి రాజగోపాల్ రెడ్డి కు పంచాయతీ నుంచి అత్యధిక మెజారిటీ తీసుకొని వచ్చి గ్రామాన్ని మరింతగా అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కలిగిరి మండలంలో వైసీపీకి మరో షాక్..!

- **పడమర గుడ్ల దోన పంచాయతీ నుండి 30 కుటుంబాలు టిడిపిలో చేరిక..!**
- **పాలకులు వద్దు సేవకులు కావాలంటున్న మెట్టవాసులు..!**

**ఉదయగిరి/కలిగిరి, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**

్నకలిగిరి మండలంలో వైసీపీకి మరో షాక్ తగిలింది. మండలంలోని పడమర గుడ్లదోన గ్రామం నుండి సుమారు 30 కుటుంబాలు మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్నం రవీంద్రబాబు చారిటబుల్ ట్రస్ట్ అధినేత తూర్పు గుడ్లదోన ఉప సర్పంచ్ పట్నం రవీంద్రబాబు మరియు కాలపనేని వెంకటరమణయ్య తాళ్లూరు రమేష్ సారధ్యంలో వింజమూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ కాకర్ల సురేష్ తెలుగుదేశం కండువాలు కప్పి సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మేకపాటి కుటుంబం పాలన చేస్తుందని ఎన్నికల సమయంలో మాత్రమే ఓటర్లు గుర్తుకొస్తారని మిగిలిన సమయంలో వారి వ్యాపారాలు చూసుకుంటారు తప్ప ఈ మెట్ట ప్రాంతాన్ని పట్టించుకోలేదు అన్నారు. గత 40 సంవత్సరాలుగా సాగు తాగునీరు తెస్తామని చెప్పారు తప్ప ఇప్పటి వరకు ఏమీ సాధించింది లేదన్నారు. పురిటి గడ్డపై మమకారంతో విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని గత రెండు సంవత్సరాలుగా ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా 29 వేల మందిని పరీక్షించే ఉచితంగా మందులు పంపిణీ చేసినవారు, ఇప్పటి వరకు లేరన్నారు. అలాగే అన్నా క్యాంటీన్ ద్వారా వింజమూరు పట్టణంలో ప్రతిరోజు సుమారు 700 మంది ఆకలి తీర్చిన నేత కాకర్ల సురేష్ అని కొనియాడారు. మహిళల కోసం బ్యూటీషన్ కోర్సులు కుట్టు మిషన్ల శిక్షణ ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పించారు అన్నారు. నియోజకవర్గంలో ఎంతోమంది అభాగ్యులను ఆదుకొని వారి ఇంట ఆపద్బాంధవుడుగా కాకర్ల నిలిచారని తెలిపారు. అంతేకాకుండా ఎంతో మందికి వధూవరులకు పెళ్లి కానుకలు అందజేశారన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 150 మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఫ్లోరైడ్ సమస్యను పారద్రోలిన నేత నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అటువంటి వారి నాయకత్వంలో పని చేసి మెట్ట ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న సంకల్పంతో వైసీపీని వీడి టిడిపి లో చేరినట్లు వారు తెలిపారు. కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయానికి తమ వంతు సహాయ సహకారాలు అందించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకుంటామని వారు పేర్కొన్నారు.

**వైసీపీని వీడీ తెలుగుదేశంలో చేరిన వారు..**

పడమర గుడ్ల దోన పంచాయతీ నుండి సర్పంచ్ గా పోటీ చేసిన ముల్లంగి రాధాకృష్ణ సారధ్యంలో ఆయన వెంట 30 కుటుంబాలు నడిచాయి. వారందరూ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కొమ్మి శ్రీనివాసరావు కొమ్మి తిరుమలరావు ఎస్ కె మస్తాన్ బి దత్తాత్రేయ గొట్టిపాటి రమేష్ ఎస్ కే జిలాని భాష ముల్లంగి హరి వడ్లమూడి సాయి కృష్ణ గొట్టిపాటి హరిబాబు గొట్టిపాటి రమేష్ బాబు బి రమణయ్య బి హాజరత్ బాబు బుట్టి వెంకటేష్ బుట్టి వెంకటరత్నం ఐతా రాజేష్ రవి ఓంకారం శ్రీకాంత్ తాళ్లూరు మహేంద్ర గొట్టిపాటి సుధీర్ బుట్టి హాజరత్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చీమల తాతయ్య క్లస్టర్ ఇంచార్జ్ ఉసా మాల్యాద్రి యూనిట్ ఇంచార్జ్ పట్నం వెంకటేశ్వర్లు, బూత్ కన్వీనర్ బోట్ల రాధయ్య ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మూడు సముద్రాల కలయిక కన్యాకుమారి

కన్యాకుమారి, మూడు సముద్రాల కలయికను, ఒకేప్రదేశంలో సూర్యోదయ సూర్యాస్థమయాలను వీక్షించగలిగిన అద్భుత ప్రదేశం. కన్యాకుమారి భారతదేశపు ఒక చివరి సరిహద్దు గ్రామం. ఇక్కడ విశేషమేమంటే ఈ ప్రదేశం లో మూడు సముద్రాలు ఏకమవుతాయి. అంటే భారతదేశానికి తూర్పు హద్దుగా ఉన్న బంగాళాఖాతం, దక్షిణ సరిహద్దుగా ఉన్న హిందూ మహా సముద్రం, పశ్చిమ సరిహద్దుగా ఉన్న అరేబియా సముద్రం ఇక్కడే కలుస్తాయి. విచిత్రమేమంటే ఆయా సముద్రాలలోని నీరు(మట్టి) వేరేవేరే రంగులలో ఉండడం. ఆ మూడు సముద్రాల అలలు ఒక దానితో నొకటి ఢీకొనటం చూడడానికి చాలా చాలా బావుంటుంది. ఆ అనుభూతులు జీవితాంతం మనకు ఖచ్చితంగా తోడుంటాయి. తూర్పు పశ్చిమాలు ఒకే దగ్గర ఉండడం వలన ఈ ప్రదేశంలో మనం సూర్యోదయ, సూర్యాస్తమయాలను ప్రత్యక్షంగా అంటే సముద్రంలోంచి సూర్యుడు వస్తున్నాడా అనేట్లు మనకు కనపడే విధంగా ఉంటాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**